**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట   శనివారం 26 జులై 2025 పేజీలు : 8 వెల : 5.00




## మాల్దీవులకు భారత్ రూ.4,850 కోట్ల రుణం

## రెండు దేశాల మధ్య చారిత్రక ఒప్పందం



మాల్దీవులతో చారిత్రక ఒప్పందంపై సంతకాలు చేశారు ప్రధాని మోదీ. ఇండియా ఔట్ అన్న నోటి తోనే ప్రధాని మోదీకి గ్రాండ్ వెల్‌కమ్ చెప్పారు మాల్దీవుల అధ్యక్షుడు మహ్మద్ ముయిజు.ప్రధాని మోదీ పర్యటనలో కీలక ఒప్పందాలు జరిగాయి. భారత్-మాల్దీవుల మధ్య ఎల్లప్పుడు మంచి సంబంధాలే ఉన్నాయన్నారు ప్రధాని మోదీ. 60 ఏళ్ల నుంచి రెండు దేశాల మధ్య స్నేహం ఉందన్నారు. మాల్దీవులకు రూ. 4850 కోట్ల సాయాన్ని ప్రకటించారు. 72 సైనిక వాహనాలను బహుమతిగా ఇచ్చారు. ఏక్ పేడ్ కే నామ్ కార్యక్రమంలో భాగంగా ఇద్దరు చెట్లు నాటారు.

## హన్సిక ఆత్మహత్యకు మేనేజ్మెంటే కారణం..!




వారం రోజుల వ్యవధిలో ఒకే పాఠశాలకు చెందిన ఇద్దరు స్టూడెంట్స్? సూసైడ్? చేసుకోవడానికి కారణం స్కూల్? మేనేజ్?మెంటేనని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. మియాపూర్ సెయింట్ మార్టిన్స్ స్కూల్ ఎదుట ఆందోళన చేశారు. పదో తరగతి చదువుతున్న హన్సిక తాము నివాసముంటున్న బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. అంతకుముందు అదే తరగతికి చెందిన రిజ్వాన్? స్కూల్? పైనుంచి దూకాడన్నారు.ఈ ఘటన తరువాత హన్సికను స్కూల్?కు అనుమతించకపోవడం, రిజ్వాన్? పేరెంట్స్? తిట్టడం వల్ల ఆమె బలవన్మరణానికి పాల్పడిందని ఆరోపించారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్? చేశారు. మృతురాలి తండ్రి బిజాయ్ నాయక్ ఫిర్యాదు మేరకు స్కూల్ యజమాన్యం, రిజ్వాన్ తల్లిదండ్రులపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు.


మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


## నూతనంగా ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సృజన ను

## సన్మానించిన కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్




**నార్సింగి జూలై 25 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
నార్సింగ్ మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన కుమారి సృజనను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులు ముందుంటారని అలాంటి పోలీసులకు మేము అండగా ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణలో మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, చిన్న కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మాటలతోనే కొన సాగుతున్న కాంగ్రెస్ పాలన



**తోట చంద్రశేఖర్ జహీరాబాద్, జులై 25 (మన వార్త):**
ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయకుండా మాయ మాటలతోనే కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని మండల ప్రభారి తోట చంద్ర శేఖర్ ఆరోపించారు. జహీరాబాద్ నియోజకవర్గం మొగుడం పల్లి మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి సన్నాక సమావేశం నిర్వహించారు. మొగుడంపల్లి మండల అధ్యక్షులు శ్రీలత శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తోట చంద్రశేఖర్ ( మండల ప్రభారి) గా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగన్నాథ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, రామన్న, మల్లికార్జున స్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు జగన్నాథ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, నాందేవ్, నాయకులు రవీంద్ర నాయక్, జగన్నాథ్ హిందూస్, వెంకట్, జగదీష్, రమేష్, రామ్ శెట్టి, సుభాష్, ప్రకాష, స్వామి, అజయ్, దేవరాజ్, శంకర్, యండి సలీం తదితరులు పాల్గొన్నారు.

## లిచిన్న మాసన్ పల్లి లో మండల స్పెషల్

## ఆఫీసర్ బాబు నాయక్ ఎంపీవో శ్రీనివాస్ పర్యటన



**రాయపోల్ జులై 25(మన వార్త ప్రతినిధి బి.భూషణ్ గౌడ్**
రాయపోల్ మండలం చిన్న మాసన్పల్లి లో శుక్రవారం రోజు పర్యటించారు ఇట్టి పర్యటన లో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల ముగ్గులు పోసి పనులు ప్రారంభించారు అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాలలో వనమహోత్సవమ్ లో భాగంగా చెట్లు నాటారు ఇట్టి కార్యక్రమం లో హౌసింగ్ ఎఇ హసనుద్దీన్,కార్యదర్శి లావణ్య, పాఠశాల ఎచ్ఎం పాల్గొన్నారు

## ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు...



కరీంనగర్ రాష్ట్ర స్థాయి ఎరువుల పరిశీలకులు ఎస్ వి ప్రసాద్ జనరల్ మేనేజర్ హాకా హైదరాబాద్ వారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని ఎరువుల వినియోగం పరిశీలించి నివేదిక సమర్పించుటకు జిల్లాకు విచ్చేసి తిమ్మాపూర్ మండలం అలుగునూరు గ్రామం లోని కే డి సి ఎం ఎస్, సి ఎస్ సి, వి ఎల్ ఈ,శ్రీ రామ రైతు డిపో, పి ఏ సి ఎస్ పోరండ్ల, తిమ్మాపూర్ బ్రాంచి, పి ఏ సి ఎస్ నుస్తుల్లాపూర్ సందర్శించి పలు సూచనలు చేసారు.ఎరువుల దుకాణాదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువుల నిల్వలు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ప్రదర్శించాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు.ఆయన వెంట జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి శ్రీ రామానుజాచార్యులు, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీధర్, మండల వ్యవసాయాధికారి సురేందర్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు హెచ్చరికలు...




తెలుగు రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలు.ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడి వాయువ్య బంగాళాఖాతంలో వాయుగుండంగా మారిందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. అందులో భాగంగా ఈ వాయుగుండం పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ పరిసర ప్రాంతాల్లో తీరాన్ని తాకిందని తెలిపింది. బంగాళాఖాతంలో వాయుగుండం, భారీ వర్షాలపై మంత్రి అనిత సమీక్షించారు. వాయుగుండం ఇవాళ పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్ తీరాలను తాకే అవకాశం ఉందని, రానున్న 24 గంటల్లో పశ్చిమ బెంగాల్, ఉత్తర ఒడిశా, జారండ్ వైపుగా కదులుతుందని, ఈ కారణంగా రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఏపీ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ నుంచి స్వయంగా హోం మంత్రి అనిత పరిశీలించారు. అత్యవసర సహాయక చర్యలకు కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 ఏర్పాటు చేశారు. కోస్తాంధ్రలో అక్కడక్కడ భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హోంమంత్రి అనిత సూచించారు. రాష్ట్రంలో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాయలసీమ, కోస్తాలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురుస్తాయని, తీరం వెంబడి గంటకు 40-60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపారు. సముద్రం అలజడిగా ఉంటుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తీరాల్లో అలలు ఎగసిపడే అవకాశం ఉందని, సోమవారం వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్ళరాదని హెచ్చరికలు జారీ చేశారు. వర్షాలు, ఫ్లాష్ ఫ్లడ్ ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి అనిత ఆదేశించారు.చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. చెరువులు, వాగులు, కాల్వలను పరిశీలించి నీటి మట్టాలను నియంత్రించేందుకు తగిన చర్యలు ప్రారంభించబడ్డాయి.లోతట్టు ప్రాంతాల్లో నివసించే వారు నీటి ముంపు పరిస్థితులు ఎదుర్కొనే అవకాశం ఉన్నందున, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం, రోడ్ల నష్టం, చెట్లు కూలే ప్రమాదాలు ఉండే అవకాశం ఉన్నందున, ప్రజలు రాత్రివేళల్లో అత్యవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

## మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యం



**రామాయంపేట జూలై 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ఆదేశాల మేరకు రామాయంపేట పట్టణంలో మిషన్ భగీరథ నీరు రాని కాలనీలలో మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి నల్ల నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని టిపిసిసి రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాతారావు అన్నారు, రామాయంపేట పట్టణంలో ఇంటింటికి నల్ల నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని దీనిలో భాగంగా రామయంపేట మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు శ్రీనగర్ కాలనీలో మిషన్ భగీరథ పైప్లైన్ నిర్మాణానికి టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాతారావు శంకుస్థాపన చేశారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం అమృత్ 2.0 పథకం ద్వారా మున్సిపాలిటీకి 14 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఐదో వార్డులోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించడం కోసం పనులను ప్రారంభించినట్లు ఆయన తెలిపారు, ప్రతి ఇంటికి నల్లానీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ సహకారంతో మున్సిపాలిటీలో ఎక్కడ కూడా నీటికి ఇబ్బందులు ఉండొద్దని ఉద్దేశంతో మున్సిపాలిటీకి 14 నిధులు మంజూరు చేయించి నీటి సమస్య తీర్చేందుకు పనులు చేపించడం జరుగుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎనిశెట్టి అశోక్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, మహంకాళి ఆలయ కమిటీ డైరెక్టర్ దారం సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ ఉన్నత పాఠశాలలో సైబర్ సెక్యూరిటీ, ఆంటీ డ్రగ్స్ పైన అవగాహన



**నిజాంపేట జిల్లా 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండలంలోనిరాంపూర్ ఉన్నత పాఠశాలలో నిజాంపేట ఎస్సై రాజేష్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ మరియు డ్రగ్స్ పైన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని డ్రగ్స్ పైన అవగాహన కలిగి ఉండాలని కొత్త వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని, ఎలాంటి సమస్యలు సందేహాలు ఉన్న 112 నెంబర్ కు డయల్ చేస్తే కావలసిన సహాయం అందుతుందని తెలిపారు. ముఖ్యంగా అమ్మాయిలు ఏదైనా సమస్యతో బాధపడుతున్నట్లయితే ముందుగా తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా స్నేహితులకు చెప్పి పరిష్కరించుకోవాలి అని అలా సమస్య పరిష్కారం కాని సమక్షంలో 112 కు డయల్ చేసి సహాయం పొందొచ్చు అని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సోషల్ మీడియా, చుట్టు జరుగుతున్న విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని తెలిపారు. ఈ సమావేశంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్, ఏఏపిసి చైర్మన్ ఇందిర, గ్రామ కార్యదర్శి చంద్రహాస్, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం పరశురాములు, ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, కుమారస్వామి, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ కానిస్టేబుళ్లు విజయ్, రమేష్ గ్రామస్తులు సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక మట్టి అందించాలి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**–వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండలం తురకాశీవల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలించిన కలెక్టర్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 25 ( మన వార్త ప్రతినిధి )**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ఇసుక, మట్టి అందించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వీర్నపల్లి మండల కేంద్రం, ఎల్లారెడ్డిపేట మండలం దుమాల తురకాశీపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో లబ్ధిదారులు తమ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మట్టి సమస్య ఉన్నదని కలెక్టర్ దృష్టికీ తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన ఇసుక, మట్టి కోసం సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ఆయా మండలాల తహసీల్దార్ల దృష్టికీ తీసుకెళ్లాలని సూచించారు. లబ్ధిదారులకు ఇబ్బంది కాకుండా చూడాలని ఆదేశించారు. ఎంపీడీఓలు నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా నిర్మించుకోవాలని, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంతలు, నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టండి




**–మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్...**

**వేములవాడ , జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు)**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండల కేంద్రం సమీపాన కొదురుపాక వెళ్లే రహదారి కల్వర్టు ను అనుకో ని రోడ్డు మధ్యలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షాకాలం వచ్చిందంటే,వాహనదారులకు ఈ కల్వర్టు,ప్రమాదకరంగా మారింది. రాత్రి సమయంలో ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే ప్రాణాలుఅరి చేతులో పెట్టుకొని వెళ్లవలసిన పరిస్థితి దాపురిస్తుంది. అధికార యంత్రాంగం తూతూ మంత్రంగా గుంతలలోమొరంబోసి చేతులు దులుపుకుంటున్నారు. శాశ్వత పరిష్కారం చూపడం లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ అధికారుల నిర్లక్ష్యం వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై పరిస్థితి ఏర్పడుతుంది. జరగరానిది జరిగితే మరి ఎవరు బాధ్యత వహిస్తారు అని మండల ప్రజల పక్షాన సిపిఎం పార్టీ పక్షాన ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రశ్నించడం జరుగుతుంది. రోడ్ల భవనాల శాఖ అధికారి యంత్రంగం శాశ్వత పరిష్కారం చూపి ప్రమాదాలు జరగకుండా మరమ్మత్తులు చేపట్టి నివారించాలని నూతన బ్రిడ్జి నిర్మించాలని,ఈ సందర్భంగా పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు రామంచా అశోక్, మరియు మండల సిపిఎం పార్టీ నాయకులు కుడుకల గిరిబాబు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్...






**కీసర జూలై 25 (మన వార్త ప్రతినిధి)**

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును దరఖాస్తుదారునికి అందజేసిన నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డిమేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీకి చెందిన ఉప్పరి తిరుపతి సాగర్ కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన రూపాయలు 60,000 చెక్ ను నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది.. ఈ సందర్భంగా నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అందాల్సిన సదుపాయాలన్నీ తగిన సమయంలో అందిస్తూ ఎల్లవేళలా పేద ప్రజల అభివృద్ధికై పాటుపడుతూ నిరంతరం కృషి చేస్తున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపడం జరిగింది... ఈ కార్యక్రమంలో నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు రాళ్ల అశోక్ యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు సత్యం సాగర్, సీనియర్ నాయకులు గూడూరు చక్రపాణి గౌడ్, మామిళ్ళ కృష్ణ యాదవ్, గౌస్ తదితరులు పాల్గొనడం జరిగింది...

## ఉప్పుల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు మరణించగా గాయత్రి బ్యాంక్ ప్రమాద బీమా 1లక్ష రూపాయల చెక్కు అందజేత



**–గాయత్రి బ్యాంకు బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్...**

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 25 ( మన వార్త ప్రతినిధి నందు రావు )**

గాయత్రి బ్యాంకు సిరిసిల్ల శాఖ యందు జరిగిన ఒక కార్యక్రమంలో గాయత్రి బ్యాంకు యొక్క ఖాతాదారులైన ఉప్పుల శ్రీకాంత్ ప్రమాదవశాత్తు మరణించగా, మృతుడికి ది గాయత్రి కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు యందు గల గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతాపై గల ప్రమాదభీమా సౌకర్యం ద్వారా నామిని అతని తల్లి ఉప్పుల గౌరవ్వ కు 1లక్ష రూపాయల చెక్కును మానేర్ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ (ఎన్.జి.ఓ.) అధ్యక్షులు అయిన చింతోజు భాస్కర్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి గాయత్రి బ్యాంకు బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ , సీనియర్ ఆఫీసర్ చిగురు శ్రీకాంత్ మరియు జూనియర్ ఆఫీసర్ జగ్గాని శరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మానేర్ నాన్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్ (ఎన్.జి.ఓ.) అధ్యక్షులు అయిన చింతోజు భాస్కర్ మాట్లాడుతూ మధ్యతరగతి వ్యాపార, ఉద్యోగ వర్గ ప్రజలకు గాయత్రి బ్యాంకు వారు ఋణాలను ఇస్తున్నారని, నామమాత్రపు చార్జీలతో లక్ష రూపాయల ప్రమాద భీమా ద్వారా ఖాతాదారుల కుటుంబాలకు తమ వంతు బాధ్యతని నిర్వర్తించగలుగుతున్నారని అన్నారు. వినియోగదారులకు 24 గంటలు ఏటీఎం లలో నగదు అందుబాటులో ఉంచడం ద్వారా సిరిసిల్ల మరియు పరిసర ప్రాంత ప్రజల నగదు అవసరాలను తీరుస్తున్నామని అన్నారు. అనంతరం బ్రాంచి మేనేజర్ సమ్మెట శ్రీనివాస్ మాట్లాడుతూ మైక్రో ఏటీఎం, ఏ సి పి ఎస్ సేవల ద్వారా వినియోగదారులకు చెల్లింపులు చేయడం జరుగుతుంది. వినియోగదారులకు ఈ– కేవైసీ ద్వారా ఖాతాలను ఓపెన్ చేయడం జరుగుతుంది. కేవలం 0.89% సాలుసరి వడ్డీకే బంగారు ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ? 6,000/– తో ఋణాలను అందిస్తున్నారని, అలాగే రైతులకు వ్యవసాయ రుణాలను కూడా అందిస్తున్నారని తెలియజేశారు మరియు బ్యాంకు యొక్క (కస్టమర్ సర్వీస్ పాయింట్) బ్యాంకింగ్ కరస్పాండెంట్ల్ని నియమించి వినియోగదారుల చెంతకు బ్యాంకు సేవలను తీసుకువచ్చారని తెలియజేశారు. మరియు సేవింగ్ ఖాతాలు ప్రారంభించుటకు కావలసిన ఫోటో మరియు జిరాక్సును బ్యాంకు యందే ఉచితంగా అందిస్తున్నామని, వ్యాపారస్తులకు వ్యాపార వృద్ధికై ఋణాలను అందిస్తున్నామని, అలాగే కిసాన్ వికాస్ పత్రాలు మరియు పోస్టు ఆఫీస్ డిపాజిట్లపై కూడ కేవలం 0.83 పైసలకే అనగా 10% పి ఎ రేటుకి ఋణసౌకర్యం అందిస్తున్నామని వినియోగదారులు ఇట్టి సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

# మండలంలో జోరు అందుకున్న వరి నాట్లు



**నిజాంపేట్ జూలై 25(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వరి నాట్ల పనులు జోరు అందుకున్నాయి. ఈ సంవత్సరం వర్షాలు లేటుగా కురవడంతో వరి నాట్ల పనులు ఆలస్యమైన గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు వరి నాట్ల పనుల్లో మునిగిపోయారు. గుత్త దారులు ఎకరానికి 5000 నుండి 6000 వరకు తీసుకోగా రోజువారీ కూలీ 500 లకు పలుకుతుంది. అయినా రైతులు డబ్బులకు తగ్గేది లేదంటూ వరి నాట్లు వేయిస్తున్నారు.

# విహెచ్ పిఎస్ కమిటీ సభ్యుల సమావేశం..




**నిజాంపేట జూలై 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం వీహెచ్పీఎస్ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్మాట అమర్ మాదిగ మాట్లాడుతూ వీహెచ్పీఎస్ పింఛన్దారుల పెంపుకొరకై ఈనెల 28న మెదక్ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయడం జరుగుతుందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షులు బాసిపల్లి పాండు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుమార్, కోశాధికారి సంధి గళ్ళ భూమయ్య, విహెచ్పిఎస్ రామయంపేట మండల అధ్యక్షులు పాతూరు శీను, నిజాంపేట మండల అధ్యక్షులు కొమ్మట రామస్వామి,మహమ్మద్ అక్బర్, గరుగుల చంద్రం, దయాకర్,తదితరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ సీఐ రవికుమార్ కు ఘన సన్మానం



**గజ్వేల్ జూలై 25( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ గజ్వేల్ సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, వారితో పాటు ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు తోట బిక్షపతి, వాసవి మాత ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు అత్తెల్లి నాగేంద్రం, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు తోకల విష్ణు వర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ బొజ్జ రవి, టౌన్ ట్రెసరర్ కొమురవెల్లి ప్రవీణ్, మనం ఫౌండేషన్ మాజీ ప్రెసిడెంట్ ఉత్తునూరి సంపత్ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ స్వామీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు సతీష్,బాలేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు ఎన్ సీ రాజమౌళి



**–గుడాల చంద్ర శేఖర్ గుప్తకు సన్మానం...**

**గజ్వేల్ జూలై 25( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజక వర్గం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షులుగా నియామకం అయిన గుడాల చంద్ర శేఖర్ ను శుక్రవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులు జర్నలిస్టులు అని ప్రజా సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పని చేస్తుందని, రాబోయే కాలంలో మరింత ప్రజలకు చేరువ అయ్యే విధంగా యూనియన్ కృషి చేయాలని అలాగే గజ్వేల్ నియోజకవర్గం టీజేయు అధ్యక్షుడిగా ఎన్నికైన గుడాల శేఖర్ అభినందనీయుడని పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రజల కోసం, జర్నలిస్టుల కోసం పాటుపడాలని ఆకాంక్షించారు, వారితో పాటు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అద్యక్షులు ఎన్ సీ సంతోష్ , ఉత్తునూరి సంపత్, నరేందర్ రెడ్డి,మసూద్ తదితరులు పాల్గొన్నారు

## మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ కు ఘన సన్మానం



**గజ్వేల్ జూలై 25( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వెల్ –ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ ను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన సిద్దిపేట జిల్లా కబడ్డీ అధ్యక్షులు ఎన్ సీ సంతోష్, వారితో పాటు ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నేతి శ్రీనివాస్, ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు తోట బిక్షపతి, వాసవి మాత ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుడు అత్తెల్లి నాగేంద్రం, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు తోకల విష్ణు వర్ధన్ రెడ్డి, బి ఆర్ ఎస్ టౌన్ యూత్ జనరల్ సెక్రటరీ బొజ్జ రవి, టౌన్ ట్రెసరర్ కొమురవెల్లి ప్రవీణ్, మనం ఫౌండేషన్ మాజీ ప్రెసిడెంట్ ఉత్తునూరి సంపత్ సోషల్ మీడియా జనరల్ సెక్రటరీ స్వామీ, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ సభ్యులు . సతీష్, బాలేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు...



**చిన్న శంకరంపేట జూలై 25 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండలం మిర్జాపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా పొగాకు సేవించొద్దని, బీడీలు సీరియల్ తాగినట్టయితే క్యాన్సర్ బారిన పడతారంటూ పొగాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గ్రామంలోని పురవీధుల గుండా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా మండల విద్యాధికారి పుష్పవేణి మాట్లాడుతూ ధూమపానాన్ని నిషేధించాలని, వరల్డ్ నో టొబాకో డే సందర్భంగా పాఠశాల విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఎంఈఓ తెలిపారు. బీడీ సిగరెట్ సేవిస్తే క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని పొగాకు దూరంగా ఉండాలని ఆమె సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## లినూతన సిఐ రవి కుమార్ ను కలిసిన తాజా మాజీ సర్పంచ్




**గజ్వేల్ జూలై 25,( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో నూతనగా సిఐ రవి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన లక్ష్మాపూర్ తాజా మాజీ సర్పంచ్ కొల్చేల్మి స్వామి వారితో పాటు పరుశరాములు బిఆర్ఎస్ నాయకులు కలిసినారు

## గ్రామ పలనాధికారి పరీక్షలకు అని ఏర్పాట్లు పూర్తి....



**–నేడొక ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు నేడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి రెండవ స్పెల్ స్క్రీనింగ్ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశామని కలెక్టర్ తెలిపారు. భువనగిరి పట్టణంలోని అనంతారం లో రేణుక ఎల్లమ్మ దేవాలయం వెనక ఉన్న వెన్నెల కళాశాలలో (భువనగిరి కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్) ఏర్పాట్లు చేసిన్నట్లు పరీక్ష ఈ నెల 27న ఆదివారం రోజున నిర్వహించనున్న పరీక్షకు 37 మంది హాజరు కానున్నారని తెలిపారు. ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు పరీక్ష నిర్వహించనున్నారు. పరీక్ష వ్రాసే వారు పరీక్ష కేంద్రాలకు గంట ముందే ఉదయం 9.00గంటలకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి...




**నార్సింగి జూలై 27 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతీ ఏటా నిర్వహిస్తుంది. నార్సింగి గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్థానిక ఎంపీడీఓ ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటి చేసి ఇంటింటికి 5 మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మొక్కలను నాటి నాటిన ప్రతీ మొక్కను పసి పిల్లాడిలా కాపాడుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని, చెట్లు పెంచడం వల్ల ప్రాణ వాయువు పుష్కలంగా లభించడం తో పాటు వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని అన్నారు. పుట్టిన రోజు, పెళ్లి రోజు సందర్భంగా ఇంట్లో ఒక మొక్కను నాటి వాటిని పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, టీ ఏ స్వామి, పంచాయితీ కార్యదర్శి నాగభూషణం, ఫీల్డ్ అసిస్టెంట్ దుర్గా, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాలిగామ అంగన్వాడి లో సామూహిక సీమంతాలు



**గజ్వేల్ జూలై 25( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం జాలిగామ అంగన్వాడి 2 లో శుక్రవారం సామూహిక సీమంతాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ కార్యదర్శి అన్నపూర్ణ మాట్లాడుతూ అంగన్వాడి 2 లో సామూహిక సీమంతాలు నిర్వహించడం అభిందనీయం అని, గర్భిణీ స్త్రీలు ఆరోగ్యం మీద శ్రద్ధ వహించాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని,బలవర్తమైన ఆహారం తీసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో వి ఆర్ ఏ శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ సునీత, ఆయా ఐలమ్మ, ఆశ వర్కర్ లావణ్య, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి కుటుంబానికి డోకూరు ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం



**జూలై.25. మన వార్త ప్రతినిధి**
రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామపంచాయతీ పరిధిలో ఇశ్రాయపల్లి గ్రామంలో రాసులపల్లి పెంటయ్య ఈరోజు ఉదయం చనిపోవడం జరిగింది. ఇట్టి విషయాన్ని స్థానిక నాయకులు ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి మృత్యుని ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకుల ద్వారా మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్రాయపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ యువకులు శ్రీశైలం, సాయికిరణ్, శ్రీశైలం, వెంకటేష్, మహేష్, బాలస్వామి, రాములయ్య, లింగమయ్య, బాలయ్య, బాలకృష్ణ, వెంకటేష్, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసిన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గ సమస్యలపై వినతి పత్రం..



**మల్కాజ్గిరి జిల్లా జూలై 25 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని :** మల్కాజ్‌గిరి నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దృష్టిని ఆకర్షించేందుకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి,కమిషనర్ ఆర్వీ కర్నన్ ని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముఖ్యమైన సమస్యలను వివరించే వినతిపత్రాలు అందజేశారు. 1.ఏవో సి పరిధిలో అదనపు రోడ్ల నిర్మాణం వాహనాల రద్దీ తగ్గించేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి. 2. ఆర్ కె పురం ఫ్లైఓవర్ ఆర్ఓబి టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరారు. 3.హిందూ స్మశాన వాటికలో డంపింగ్ యార్డ్ తొలగింపు శ్మశాన వాటిక సమీపంలోని చెత్త డంపింగ్ ప్రాంతాన్ని ఎత్తివేయాలని కోరారు. 4.అల్వాల్ జొన్నబండ భూముల పరిరక్షణ సర్వే నెంబర్లు 22, 23 ప్రాంతాల్లో భూముల కబ్జా నివారణకు చర్యలు తీసుకోవాలని,కొత్త భవనాలకు అనుమతులు ఇవ్వవద్దని సూచించారు. 5. సర్వే నంబర్లు 582, 583 భూముల పరిరక్షణ ఈ ప్రాంతాల భూసేవ్ కోసం జోక్యం చేయాలని, అనధికార భవనాలకు అనుమతులు నిరాకరించాలని సూచించారు. 6. మచ్చబొల్లారం డ్రైనేజీ సమస్యలు గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్, శ్రీనివాసిక,గంగా అవెన్యూ, కాశీపురం,ఎం ఈ ఎస్ కాలనీ తదితర కాలనీల్లో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలపై పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. 7. నూతన నామకరణాలకు రాధాకృష్ణ నగర్ రైల్వే స్టేషన్‌కు పేరును ఖరారు చేయడం,అల్వాల్ ఫైర్ స్టేషన్‌కు ఆర్ కె నగర్ సబ్‌స్టేషన్‌గా అనుమతులిచ్చినందుకు కమిషనర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, హేమంత్ పటేల్, సర్వే నరేష్, అలాగే కాలనీ ప్రతినిధులు రాజశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, పడాల సుధాకర్, ప్రవీణ్, సంతోష్ కుమార్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్వీ కర్నన్ ఎమ్మెల్యే వినతులను సానుకూలంగా స్వీకరించి, సంబంధిత అధికారులకు తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## వెంకటాపురం డివిజన్‌లో సేఫ్టీ కిట్లను పంపిణీ చేసిన సబిత అనిల్ కిషోర్..




**మల్కాజ్గిరి జిల్లా జులై 25 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:**అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ పరిధిలో ఎంటొమాలజీ విభాగం ఉద్యోగులకు వార్షిక భద్రతా కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొని ఉద్యోగులకు సేఫ్టీ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంటొమాలజీ సూపర్వైజర్ శ్రీనివాస్ నాయకులు, ప్రభాకర్, మోసిన్, విజయశేఖర్, రాజు, శ్రీనివాస్, కన్న తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్య రక్షణలో ఎంటొమాలజీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమైనది. వారికీ సేఫ్టీ కిట్లు అందించడం ద్వారా వారి సేవలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ఉంది” అని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మునిసిపల్ సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

## ఫ్రైడ్ డ్రైడే ఏమైంది....



**మెదక్ జూలై 25 (మన వార్త ప్రతినిధి శ్రీనివాస్ )**
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రతి శుక్రవారం పాఠశాలలు కాలేజ్ లు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద నీటి నిలువ వున్న తొట్టిలులనుపిచ్చి ముక్కలు తొలగించాలని ఆదేశించిన పట్టించుకోవడం లేదు. వర్షాకాలం పాఠశాలలు కళాశాలలు ఇంటి ఆవరణ శుభ్రంగా వుండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు.ప్రభుత్వ ఉద్యగులు ఫ్రైడ్ డ్రైడే మర్చిపోతున్నారు. కనీసం కళాశాల ఆవరణ కూడా పిచ్ మొక్కలు తొలించాలని ప్రజలు అంటున్నారు.మెదక్ టౌన్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నీళ్ళు తోంటి దోమలు ఈ కనిపించది. కళాశాలలోని క్లాస్ రూమ్ పక్కనే ఉండడంతో విద్యార్థులుదోమలు ఈగలతో ఇబ్బందులు గురి అవుతున్నారు. ఈ విషయమై ప్రిన్సిపాల్ వివరణ కోరగా సెలవు లో ఉన్నారని సిబ్బంది తెలిపారుడివిజన్ పరిధిలో ఎంటొమాలజీ విభాగం ఉద్యోగులకు వార్షిక భద్రతా కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ పాల్గొని ఉద్యోగులకు సేఫ్టీ కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంటొమాలజీ సూపర్వైజర్ శ్రీనివాస్ నాయకులు, ప్రభాకర్, మోసిన్, విజయశేఖర్, రాజు, శ్రీనివాస్, కన్న తదితరులు పాల్గొన్నారు. కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ మాట్లాడుతూ, “ప్రజల ఆరోగ్య రక్షణలో ఎంటొమాలజీ సిబ్బంది పాత్ర ఎంతో ముఖ్యమైనది. వారికీ సేఫ్టీ కిట్లు అందించడం ద్వారా వారి సేవలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ఉంది” అని తెలిపారు.ఇలాంటి కార్యక్రమాల ద్వారా మునిసిపల్ సేవలు మరింత సమర్థవంతంగా కొనసాగేలా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు.

## కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు..



**వేములవాడ , జూలై 25 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ పట్టణం లోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం రోజు సరస్వతి బ్లాక్ నందు పిల్లలకు కంటి పరీక్షలు ఉచితముగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ , డాక్టర్ అనిల్ మరియు డాక్టర్ ప్రదీప్ పాల్గొని కంటి చూపు కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను , మంచి కంటిచూపు కొరకు వారు ఏ విధమైన ఆహారమును తీసుకోవాలో చాలా చక్కగా పిల్లలకు వివరించినారు. పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ ఈ కార్యక్రమంను సరస్వతి బ్లాక్ నందు నిర్వహించడం పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క ప్రశ్నలకు సరియైన సమాధానం లను రాబట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కూడా చాలా ఉత్సాహంగా పాల్గొనడం పట్ల ప్రిన్సిపల్ సంతోషం వ్యక్తం చేశారు.

## పద్మావతి దేవికి నవ కలశ పంచామృతాభిషేకాలు....



**-పద్మావతి అమ్మవారికి అష్టోత్తర శతనామాలతో కుంకుమార్చన సేవ...**
**-అత్యంత వైభవంగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం...**
**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**
తెలంగాణ యాదాద్రి తిరుమల పుణ్యక్షేత్రమైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శుక్రవారం రోజు శ్రావణ మాస శోభను సంతరించు కుంది. శ్రావణ మాసం సందర్భంగా శ్రీ పద్మావతి అమ్మవారికి ఉదయం 8:00 లకు నిత్యార్చనలు పూర్తి అయిన తరువాత నవ కలశ పూర్వక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని పట్టు చీరతో దివ్యాభరణాలతో పుష్ప మాలికలతో అలంకరించి అష్టలక్ష్మి మంటపంలో కొలువుదీర్చారు. అష్ట ఐశ్వర్య ప్రాప్తి కోసం మహాలక్ష్మి హోవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి రవణాచార్యుల దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానే పల్లి రామారావు సతీ సమేతంగా పాల్గొన్నారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 7:00 లకు విశేష కుంకుమార్చన సేవ నిర్వహించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణులు తెలిపారు.

## తుంకుంట గ్రామ కార్యదర్శి సస్పెండ్

**జహీరాబాద్, జులై 25 (మన వార్త):** జహీరాబాద్ మండలం తుంకుంట గ్రామ కార్యదర్శి సస్పెండ్ అయినట్లు అధికారులు ప్రకటన విడుదల చేశారు. తుంకుంట గ్రామ కార్యదర్శి గొల్ల బీరప్ప ఓ ప్రైవేట్ లేఔట్ విషయంలో తప్పుడు రికార్డులు నమోదు చేసినట్లు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి జిల్లా కేంద్రంలోని సమికృత కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణి కౌంటర్లో పిర్యాదు చేశాడు. ఫిర్యాదును స్వీకరించిన జిల్లా అధికారులు విచారణ చేపట్టి తప్పుడు రికార్డుల ఆరోపణలపై గ్రామ కార్యదర్శికి షో కాజ్ నోటీసు జారీ చేశారు. కార్యదర్శి ఉన్నతాధికారులకు సరైన రికార్డులను సమర్పించక పోవడంతో, విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదికను సమర్పించారు. పూర్తి వివరాలు సేకరించిన కలెక్టర్ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు వేశారు.

## జులై 27న ఆదివాసి సంఘాల విస్తృతస్థాయి సమావేశం



**వెంకటాపురం జులై 25 మనవార్త**
వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి సంఘాలు ఆధ్వర్యంలో ఆగస్టు 9 ను పురస్కరించుకొని సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంగా ఆదివారం సంఘల నాయకులు మాట్లాడుతూ జులై 27న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉదయం 11 గంటలకు ఆదివాసి సంఘాలు,ఆదివాసి మహిళా సంఘాలు,ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసి గ్రామ పెద్దలు, మండల పిసా మొబైలైజర్స్, పీసా కమిటీ సభ్యులు, అందరూ ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్టు 9 న ఘనంగా నిర్వహించుటకు అజెండా అంశాలపైన విస్తృతంగా చర్చించుకొని ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఘనంగా జరుపుటకు అన్ని ఆదివాసి సంఘాలు పాల్గొనవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పూనేం రామచంద్రరావు,చింత సోమరాజు, పర్షిక సతీష్,,రేగ గణేష్, కనితి వెంకటకృష్ణ, తాటి లక్ష్మణరావు,సోర్లం పుల్లయ్య,కంతి వెంకటేశ్వర్లు, గంగయ్య,రేగ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ధరల నియంత్రణ కోసం డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసిన అధికారులు...



**నార్సింగ్ జూలై 25 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో రైతు వేదికలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఆదేశాల మేరకు ఎంపీడీవో ఆనంద్ అధ్యక్షతన సిమెంటు,స్టీలు,కంకర డీలర్లకు,తాపీ మేస్త్రీ లకు, సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక తహశీల్దార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు అనంతరం ఎంపీడీవో ఆనంద్, తాసిల్దార్ షేక్ కరీం లు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన మెటీరియల్ అధిక ధరలకు అమ్ముతున్నందున ధరలను నియంత్రించుటకు మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశామని తెలిపారు. అట్లాగే ధరల నియంత్రణ కమిటీ నియామకం చేశామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు మేస్త్రీలు ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు 5 లక్షల రూపాయల తో నిర్మాణం చేపట్టాలని వృధాగా ఖర్చులను లబ్ధిదారులచే పెట్టించకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, తాపీ మేస్త్రీలు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ పంటలపై రైతులకు అవగాహన కల్పించిన అధికారులు...



**నార్సింగి జూలై 25(మన వార్త ప్రతినిధి నరేందర్)**
నార్సింగి మండల కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యాన మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ సౌజన్యంతో ఆయిల్ ఫామ్ పంట సాగు పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్, లివ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ డైరెక్టర్ రంగనాయకులు, జిల్లా ఉద్యాన అధికారి రచన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట వేసిన నాలుగు సంవత్సరాల నుంచి 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయం వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుతో నిరంతర ఆదాయం పొందవచ్చని, మండల రైతులు ఆయిల్ ఫామ్ సాగుపై మక్కువ చూపి ఆర్థికాభివృద్ధి సాధించాలని అన్నారు.పంట సాగుకు ప్రోత్సాహకంగా ముఖ్య పంటకు, అంతర పంటకు ప్రభుత్వం ద్వారా రాయితీ సొమ్మును రైతు ఖాతాలో జమ చేస్తారని తెలిపారు. దళారుల ప్రమేయం లేకుండా నేరుగా ప్రభుత్వం నిర్ణయించిన ధరకు పంట దిగుబడి విక్రయించవచ్చని అన్నారు. వాతావరణం అనుగుణంగా పంట సాగు అవుతుందని, చెట్టుకు రోగాలు కూడా రావని, తద్వారా ఖర్చు కూడా ఉండదని వివరించారు. ఫామ్ ఆయిల్ తో 250 రకాల పదార్థాలను తయారు చేస్తారని, దాని వల్ల పంటకు డిమాండ్ ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. బంగారు జీవితానికి బాటలు వేసే ఆయిల్ ఫామ్ పంట సాగు చేసి భవిష్యత్తును బంగారు మయంగా తీర్చిదిద్దు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ, దివ్య, ఆయిల్ పామ్ సాగు చేసే మండల రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ఆటపాటలతో విద్యను బోధించాలి



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**
**ములుగు జులై 25 మనవార్త**
జిల్లాలోని అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నూతన సిలబస్ ప్రకారం ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లోని మల్లంపల్లి అంగన్ వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంగన్వాడిలో తల్లులతో మాట్లాడారు. పిల్లలు ఇక్కడే భోజనం చేస్తున్నారా , లేదా ఆరా తీశారు. సామ్ పిల్లలు, మ్యామ్ పిల్లల గ్రోత్ ఎలా ఉందని, ఏ ఫుడ్ ఇస్తున్నారు, బాలమృతం ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. పిల్లలను ప్రతి ఒక్కరూ అంగన్వాడి కేంద్రానికి పంపాలని సూచించారు. కిచెన్ షేడ్ ను, స్వయంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యను బోధించాలని, వారితో మమేకమై గేయాలు పాడించలన్నారు. అన్ని అంగన్వాడి కేంద్రాలలో నెలవారి సిలబస్ ను కచ్చితంగా అమలు చేయాలని అన్నారు. గర్భిణీలు, బాలింతలకు మెనూ ప్రకారం నాణ్యమైన పోషకాహారం వేడివేడిగా ఇవ్వాలని సూచించారు. క్రమం తప్పకుండా పిల్లల బరువు, ఎత్తు తూచాలని, బరువు తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టి సాధారణ బరువు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు ఇవ్వాల్సిన పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అతిగా బరువు తక్కువ ఉన్న పిల్లలను ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి రిఫర్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీ డబ్ల్యు ఓ టి. రవి,సిడిపిఓకే. శిరీష,సూపర్వైజర్ ఖమురునిసా బేగం, అంగన్వాడి టీచర్లు మల్లికాంబ, ప్రియాంక, అంగన్వాడి పిల్లలు,తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ అపెక్స్ ను ప్రారంభించిన సయ్యద్ ముస్తఫా సాహెబ్




**గజ్వేల్ జూలై, 25, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ పట్టణంలోని సంగాపూర్ రోడ్డు లో సోలార్ అపెక్స్ ను ప్రారంభించిన సయ్యద్ ముస్తఫా. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సోలార్ అపెక్స్ ఎండి విచ్చేసిన సాహెబ్ అలీ నజీమ్ షరీఫ్, సయ్యద్ మతిన్, సయ్యద్ మొహిజ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా, సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ సి సంతోష్ గుప్తా, , గజ్వేల్ నియోజకవర్గం యూత్ అధ్యక్షులు అజార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గజ్వేల్ తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా మాట్లాడుతూ సయ్యద్ మతిన్ ను అభినందించారు గజ్వేల్ పట్టణంలో సోలార్ అపెక్స్ స్థాపించడం ఎంతో గర్వకారణం అని ప్రజలకు అందుబాటులో ఉండి నాణ్యమైన సేవలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. సోలార్ అపెక్స్ వలన యువతకు ఉపాధి కలుగుతుందని దీని వలన ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సోలార్ అపెక్స్ సంస్థల ద్వారా సబ్సిడీ లభిస్తుందని యజమాన్యం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ పట్టణ మైనార్టీ నాయకులు, మహమ్మద్ సఖీవ్, ఇఫ్రాన్ ,రెహమాని,అసీం షరీఫ్ ,అరుణ్, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# వర్గల్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం




**వర్గల్ జూలై 25, (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం వర్గల్ మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది శుక్రవారం సాయంత్రం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు రక్షణ పరంగా తీసుకోవలసిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. గజ్వేల్ రూరల్ సీఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలకు భద్రతాభావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం గురించి ప్రజల యొక్క సమస్యలు నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని, పట్టణాలలో కాలనీలో గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు గాని నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు ఎలాంటి పేపర్లు లేని మోటార్ సైకిల్స్-(54), స్వాధీనం చేసుకోవడం జరిగింది. వాటికి సంబంధించిన పత్రాలు చూపించి తీసుకొని వెళ్లవచ్చని సూచించారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వారి యొక్క వాహనాలకు ఆర్ సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగివుండాలని తెలిపారు,ఎలాంటి పత్రాలు లేని వాహనాలు నడపవద్దని నడిపేవారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపినారు. మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, ఈ మధ్యకాలంలో హెల్మెట్ లేక కొందరు యువకులు రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగిందని హెల్మెట్ భారంగా కాకుండా బాధ్యతగా భావించి ధరించాలని సూచించారు గ్రామంలోఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ తిరుగుతున్న మరియు గ్రామంలో చుట్టుపక్కల గ్రామంలో ప్రభుత్వం నిషేధించిన గంజాయి, గుట్కాలు అమ్ముతున్నా కలిగి ఉన్న వారి సమాచారం తెలిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో తెలపాలని లేద డయల్ 100 కాల్ కు ఫోన్ చేసినాచో వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.సైబర్ నేరాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, సైబర్ నేరగాళ్ల వలలో పడి ఎంతోమంది తమ విలువైన డబ్బులు పోగొట్టుకోవడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, ములుగు ఎస్ఐ విజయ్ కుమార్, జగదేవపూర్ ఎస్ఐ కృష్ణారెడ్డి, మర్కుక్ ఎస్ఐ దామోదర్, గజ్వేల్ ఎస్ఐ రఘుపతి, సర్కిల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చక్కగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలి...




**ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో 250 మంది విద్యార్థులకు 70 వేల ఖర్చులతో టై బెల్టు షూస్ ప్రధానం...**

**విద్యార్థులకు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్...**

**దేవరకద్ర,జులై25(మన వార్త ప్రతినిధి)**

విద్యార్థులు పరిశుభ్రత పాటించి చక్కగా చదువుకొని మెరుగైన మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి సూచించారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో ప్రాథమిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు సొంత ఖర్చులతో టై బెల్ట్ షూస్ లను 70 వేలు రూపాయలతో గూడుషా ఫ్రెండ్స్ యువజన సంఘం ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,ఎస్పీ రావుల గిరిధర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ.. మంచి సేవా భావం కలిగిన గూడుషా గ్రామానికి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి పరిశుభ్రత పాటించి చక్కగా చదువుకొని మెరుగైన ఫలితాలు సాధించాలని మంచి విద్య బోధించడానికి ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు.కావున గ్రామంలోని ప్రతి విద్యార్థి సర్కారీ స్కూల్ కు వచ్చి చక్కగా చదువుకొవాలన్నారు....ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ... మంచి మనసుతో తన ఉదారతను చాటుకున్న గుడిషాను అభినందించారు.కోన్నూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం,సదుపాయాలు గాని, కార్పొరేట్ స్థాయిలో ఇక్కడ మౌలిక సదుపాయాలు ఉన్నాయని,కావున విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని మిమ్మల్ని కన్నా తల్లిదండ్రులకు విద్య చెప్పిన గురువులకు మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.అనంతరం,ఎస్పీ రావుల గిరిధర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని,ఎంఈఓ ఫరూక్ హుస్సేన్,తహసిల్దార్, ఎంపీడీవో,ఫ్రెండ్స్ యువజన సంఘం అధ్యక్షులు రవీందర్ యాదవ్,జనరల్ సెక్రెటరీ అశోక్, కన్వీనర్ కురుమన్న,ట్రెజరర్ నరసింహ,కాకి మహేష్,సీనియర్ సభ్యులు మహేష్ యాదవ్, మొగిలన్న ,దొరబాబు,మురళి, పెంటన్న వై.రాజు,మహేష్,నవీన్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానం టికెట్ ధరల పెంపు...



**41 రోజులా హుండి ఆదాయం 2,45,48,023...**

**38 గ్రాముల బంగారం..2 కీలోల 800 గ్రాముల వెండి భక్తుల సమర్పణ...**

**నెడోక ప్రకటనలో వెల్లడించిన ఆలయ ఈఓ వెంకట్రావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 25 / మన వార్త జిల్లా ప్రతినిధి**

తెలంగాణలోని అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో యాదగిరి గుట్ట దేవస్థానం ఒకటి. తెలంగాణ తిరుమల తిరుపతి గా ప్రసిద్ధి గాంచడంతో ఈ ఆలయానికి రోజు వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారు. తెలంగాణ స్వరాష్టంగా ఏర్పడిన తర్వాత భక్తుల తాకిడి భారీ స్థాయిలో పెరిగింది తాజాగా యాదగిరిగుట్టకు వచ్చే భక్తులకు ఆలయ అధికారులు కీలక సూచనలు చేయడం జరిగింది. అందులో సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలు పెంచారు. ఇప్పటివరకు రూ. 800 ఉన్న సత్యనారాయణ స్వామి వ్రత టికెట్ ధరను రూ. 1000 కి పెంచడం జరిగింది. ఈ మేరకు శుక్రవారం రోజు ఆలయ అధికారులు అధికారిక ఉత్తరలు జారీ చేశారు. ఇదిలా ఉంటే.. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం భక్తుల భక్తిశ్రద్ధలకు మరోసారి సాక్ష్యం చెప్పింది. ఆలయ హుండీ లెక్కింపులో భారీగా ఆదాయం సమకూరింది. ఆలయ ఈవో వెంకట్రావు వెల్లడించిన వివరాల ప్రకారం ఈసారి 41 రోజులకు గాని ఉండి లెక్కింపులో రూ. 2 కోట్ల 45 లక్షల 48 వేల 23 రూపాయల నగదు లభించిందని తెలిపారు. కేవలం నగదు మాత్రమే కాకుండా 38 గ్రాముల బంగారం , 2 కిలోల 800 గ్రాముల వెండిని కూడా భక్తులు సమర్పించినట్లు ఈవో తెలిపారు.

# ఆగస్టు 3న గజ్వేల్ లో దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సభ



**- సిద్ధిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ**

**గజ్వేల్ జూలై 25 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు రూ 6వేలు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లను రూ.4 వేలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో ఆగస్టు 13 న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో పెన్షన్ దారుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం ఆగస్టు 3న గజ్వేల్ దుబ్బాక నియోజకవర్గంల చేయూత పెన్షన్ దారుల జిల్లా మహసభను నిర్వహిస్తున్నామని సిద్దిపేట జిల్లా ఇన్చార్జ్ మంద కుమార్ మాదిగ తెలిపారు. సిద్ధిపేట జిల్లా గజ్వేల్ పట్టణ కేంద్రం లోనీ మార్కెట్ యార్డ్ హల్ లో ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, ఎంఎస్పి, టిజీడీజెఎసి వివిధ అనుబంధ సంఘాలలో ఆధ్వర్యంలో మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఉబ్బనీ ఆంజనేయులు మాదిగ అధ్యక్షతన దివ్యాంగుల, చేయూత పెన్షన్ దారుల సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంద కుమార్ మాదిగ సిద్ధిపేట జిల్లా ఇంచార్జి మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ ఉద్యమం మాదిగల కోసమే ఏర్పడిన అనేక సామాజిక సమస్యల మీద పోరాటం చేస్తూ అన్ని వర్గాల ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు. అందులో భాగంగానే ఆరోగ్యశ్రీ పథకం, వికలాంగులు, వృద్దులు, వితంతువులు ఇతర పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని పోరాడి విజయం సాధించిందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, తెల్లరేషన్ కార్డులకు రూ 6 కిలోల బియ్యం పెంపు, మహిళ అత్యాచారాల నిరోధానికి 36 ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ అక్ట్ పునరుద్ధరణ మొదలగు వాటి మీద పోరాడి పాలకుల మెడలు వంచి సాధించడం జరిగిందని అన్నారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు, వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళలు, నేత, గీత బీడీ కార్మికులతో పాటు అన్ని రకాల చేయుత పెన్షన్లు పెంచాలని కండరాల క్షీణత కలిగిన వారికి రూ 15 వేలు పెన్షన్లు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. పెన్షన్ దారులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి 19 నెలల గడిచినా నెరవేర్చకుండా ఘోరంగా మోసం చేయడం జరిగిందని అన్నారు. అన్ని రకాల చేయూత పెన్షన్ లను పెంచాలని డిమాండ్ తో జరుగుతున్న ఉద్యమంలో భాగంగా ఆగస్టు 3న గజ్వేల్, దుబ్బాక, నియోజకవర్గం చేయూత పెన్షన్ దారుల మహాసభను నిర్వహిస్తున్నామని దానికి ముఖ్య అతిథిగా పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొంటారని అన్నారు. కావున ప్రతి గ్రామం నుండి చేయూత పెన్షన్ దారులు స్వచ్ఛందంగా కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా కో ఇన్చార్జ్ మల్లిగారి యాదగిరి మాదిగ, ఎమ్మార్పీఎస్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షులు ముక్కపల్లి రాజు మాదిగ, ఎంఎస్పి సీనియర్ నాయకులు మైస రాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉప అధ్యక్షులు బుడిగే మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీహరి సింధు, కుకునూరుపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కిషన్, జగదేవ్పూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పోసాని పల్లి రాజు, రాయపోల్ మండల్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అయ్యంగారి రవి, ఎంఎస్పి సీనియర్ నాయకులు గడ్డం వెంకటేష్, టీజీడీజెఎసి జిల్లా కోశాధికారి గూడూరి బాబు, టీజీడీజెఎసి ఎగ్జిక్యూటివ్ నెంబర్ ముక్కపల్లి కనకరాజు, విహెచ్పిఎస్, టీజీడిజేఏసీ నాయకులు సత్తయ్య, గడ్డమీది లక్ష్మీ నరసయ్య, షాదుల్ మియా, దూలం కుమార్, ఉప్పలయ్య, దేవిక, చంద్రకళ, పద్మ, బాలమణి, మల్లయ్య, లక్ష్మారెడ్డి, నర్సింహులు, స్వామి, రాజు, సంతోష్, నరసింహులు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా రేషన్ కార్డులపంపిణీ. డోకూరి ప్రభాకర్ రెడ్డి



**జులై 25 మనవార్త ప్రతినిధి.**

కల్వకుర్తి నియోజకవర్గం లోని , తలకొండపల్లి రేపు అనగాశనివారం తేదీ 26-7-25 రోజు తలకొండపల్లి దేవకి గార్డెన్ లో మధ్యాహ్నం 2:00 గంటలకు స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి చేతుమీదుగా లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఈ విషయంపై తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని రేషన్ కార్డుల లబ్ధిదారులు.డిసిసి నాయకులు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి, సింగల్ విండో చైర్మన్ , తాజా మాజీ ప్రజాప్రతినిధులు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు.పార్టీ అనుబంధ సంఘాలు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, మైనార్టీ సెల్ అధ్యక్షులు, బిసి. సెల్ అధ్యక్షులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ,ఎస్టి సెల్ అధ్యక్షులు, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎన్.ఎస్.యు.ఐ, అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, మరియు కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు.అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# దీప నైవేద్యకార్యవర్గ సమావేశం పార్థసారధి శర్మ ఆధ్వర్యంలో...



**గంభీరావుపేట. జూలై 25 మనవార్త ప్రతినిధి...**

గంభీరావుపేట మండల కేంద్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ధూప దీప నైవేద్య కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ ఆధ్వర్యంలొ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రాచర్ల పార్థసారథి శర్మ మాట్లాడుతూ, రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా లోకం సుభిక్షంగా ఉండాలిఅని వర్షాలు పడాలని సంకల్పించిన యాగం పరిపూర్ణమై యాగ ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు పడ్డాయని అదంతా మూడు రోజులు జరిగిన యాగ ఫలితం, ధూప దీప నైవేద్య అర్చకుల కృషి పట్టుదల ఆ భగవంతుడు కూడా మా యాగానికి వరం ఇచ్చి ఆ దేవుని దయ అని లోకా సమస్త సుఖినోభవంతు అని దీవించే అర్చకులది దీన పరిస్థితి అని దీవించే ఈ చేతులు ఈరోజు ప్రభుత్వం వైపు యాచించే స్థాయికి వచ్చాయని ఇది ప్రభుత్వం పెద్ద మనస్సు ఆలోచించాలని అందరికీ కనీస వేతనం పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, హిందూ మతం పెంపొందాలని మాపై బురద చల్లే దుష్టశక్తుల భరతం పట్టి మా ఐక్యత చాటుతామని అన్నారు. సంఘాన్ని విచ్చిన్న చేసే శక్తుల నుంచి మనం మనం కాపాడుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యవర్గ సమావేశంలో అధ్యక్షులు కొండమాచారి, ఉపాధ్యక్షులు బిట్కూరి గోపాల చార్యులు, వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ళ రవి,ప్రధాన కార్యదర్శి పరాంకుశం, రమేష్ ,కోశాధికారి కందాలై వెంకటరమణాచార్యులు, రాష్ట్ర కార్యవర్గం నుంచి వెంగళం సంతోష్ శాస్త్రి పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యంతోనే చెరువులోకి నీళ్లు రావడం లేదు




**గంభీరావుపేట. జూలై 25 మనవార్త ప్రతినిధి....**

కాలవలో పేరుక్కుపోయిన చెట్లను తొలగించడం లేదంటూ రైతుల ఆగ్రహం

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ఆలుమగల చెరువు కింది ఆయకట్టు రైతులు పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ ఆలుమొగల చెరువు లోకి ముస్తఫానగర్ శివారు నుండి నీరు వచ్చే ప్రధాన కాలువ (బోధర్) చెట్లతో కొరుక్కుపోయింది మరమత్తుల కోసం ఉపాధి హమీ పథకం ద్వారా పనులు చేయాలని సంబంధిత అధికారులకు చాలాసార్లు విన్నవించడం జరిగింది కానీ అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కొన్ని వేల ఏకరాలకు సాగునీటిని ఈ ప్రధాన కాలువ అందిస్తోంది చింతలచెరువు నుండి ఆలుమగలు చెరువులోకి నీరు వచ్చే ప్రధాన కాలువకు అడ్డుగా ఉన్నటువంటి పైపులను తొలగించాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని రైతులు తెలిపారు వర్షాలు కురుస్తున్న చెరువులోకి నీళ్లు రాకపోవడంతో రైతులు దిగులు చెందుతూ తాము ఇరిగేషన్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారంటూ రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా కాలువలో పేరుకుపోయిన చెట్లను తొలగించి చెరువులోకి నీళ్లు వచ్చేలా అధికారులు తక్షణమే చూసి మరమత్తులు చేపట్టి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు

# రేపు ఉచిత మెగా వైద్య శిబిరం..




**లి నరాలకు సంబంధించిన వైద్య పరీక్షలు...**

**జమ్మికుంట, జులై 25( మన వార్త (ప్రతినిధి):** భారతదేశపు అతిపెద్ద వాస్కులర్ హాస్పిటల్ వారి ఉచిత రక్తనాళాలు వైద్య శిబిరం జమ్మికుంట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేస్తున్నట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు మరియు ఏషియన్ వాస్క్యులర్ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈనెల 27 ఆదివారం ఉదయం 10:00 గం నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు. భగవాన్ శ్రీ సత్యసాయి దేవాలయం ప్రక్కన పట్టణంలోని విస్డం కళాశాల యందు నిర్వహించబడుతుందని కావున ఈ అవకాశాన్ని జమ్మికుంట పరిసర ప్రాంతాల ప్రజలు ఈ వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# ద్విచక్ర వాహనం అపహరణ



**జహీరాబాద్, జులై 25 (మన వార్త):** పొలం పక్కన దారిలో నిలిపిన ద్విచక్ర వాహనం అపహరణకు గురైనట్లు హద్నూర్ ఎస్ఐ దోమ సుజిత్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం గంగ్వార్ గ్రామ నడిమిదొడ్డి అశోక్ టీఎస్ 15 ఎఫ్ హెచ్ 8026 నంబరు గల స్ప్లెండర్ ప్లస్ ద్విచక్ర వాహనం మెటల్ కుంట దారిలో ఉన్న తన పొలం వద్ద నిలిపాడు. పొలం పనుల అనంతరం తిరిగి వచ్చే సరికి తన ద్విచక్ర వాహనం కనపడలేదు. ఇట్టి సమాచారాన్ని అందుకున్న హద్నూర్ ఎస్ఐ వెంటనే తన సిబ్బందిని అలర్టు చేసి చుట్టు పక్క ప్రాంతాల్లో నిఘా వేయించారు. అలాగే ఎవరికైనా ఇట్టి వాహనం కనపడితే సమాచారాన్ని తమ దృష్టికి తేవాలని, వాహన అపహరణ విషయాన్ని విస్తరింపజేశారు.

# హరితహారం లో మొక్కలు నాటండి



**– పర్యావరణాన్ని పరిరక్షించండి రక్తదానం చేయండి...**

**– ప్రాణాలను కాపాడండిటీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా....**

**వేములవాడ జులై 25 ( మన వార్త ప్రతినిధి )** తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పౌరుడు హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున లాయక్ పాషా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులు, శ్రేయోభిలాషులు పట్టణంలోని బింగి మహేష్ కళ్యాణ్ మండపం వద్ద మొక్కలు నాటారు. జన్మదిన వేడుకలు భాగంగా భారీ కేకును కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు అంతకుముందు భారీ గజమాలలతో లాయక్ పాషాను ఘనంగా సన్మానించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఫలాలు, బ్రెడ్ అందజేశారు . ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ ప్రతి పౌరుడు తమ సామాజిక బాధ్యతను పూర్తిస్థాయిలో నిర్వర్తించాలని సూచించారు. రక్తదానం చేయడం ప్రాణాపాయ స్థితిలో ఉన్న ప్రజల ప్రాణాలను కాపాడడం గొప్ప అవకాశం గా, సామాజిక దృక్పథంగా భావించాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాలుష్యాన్ని నివారించాల్సిన సామాజిక బాధ్యతను నెరవేర్చాలన్నారు.ఈకార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు తాహర్ పాషా, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆయచితుల జితేందర్ రావు, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, కార్యదర్శులు కొత్వాల్ శ్రీనివాస్, మహమ్మద్ రియాజ్, గంగాధర్, ఫహద్ పాషా ముషయిద్, జునైద్, ఇమ్రాన్ లతోపాటు కార్యవర్గం, సభ్యులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను త్వరగా ఎంపిక చేయాలి



**–హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**–హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలో ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం లబ్ధిదారుల ఎంపికపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం...**

**హనుమకొండ జూలై 25(మనవార్త ప్రతినిధి):**ఇందిర సౌర గిరి జలవికాసం పథకానికి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు.శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇందిర సౌర గిరి జల వికాసం పథకం గురించి ఐటీడీఏ, వ్యవసాయ,ఉద్యాన,గిరిజన సంక్షేమ,డిఆర్డిఏ, అటవీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లాకు సంబంధించి ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం నిర్దేశిత లక్ష్యం, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ,పథకం ద్వారా లబ్ధిదారులకు చేకూరే ప్రయోజనాల గురించి సంబంధిత శాఖల అధికారులు వివరించారు. ప్రభుత్వం ఈ పథకం కింద హనుమకొండ జిల్లాకు 2025 26 సంవత్సరానికి గాను 64 మంది లబ్ధిదారులకు చెందిన 58 ఎకరాల పోడు భూములకు మంజూరు ఇచ్చినట్లు అధికారులు కలెక్టర్ కు వివరించారు.ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం ద్వారా పోడు పట్టాలు కలిగిన గిరిజనులకు 2.20 ఎకరాల భూమి కలిగిన గిరిజన రైతుకు రూ. ఆరు లక్షలతో బోరు, పంపుసెట్టు, 5 లేదా 7.5 హార్స్ పవర్ గల మోటారు, పైపులు, సోలార్ పలకలు ఉచితంగా ప్రభుత్వం మంజూరు చేస్తుందని అధికారులు తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఇందిర సౌర గిరి జల వికాసం పథకానికి లబ్ధిదారులను మండల స్థాయి కమిటీలు ఎంపిక చేసి,కలెక్టర్ ఆధ్వర్యంలోని జిల్లా కమిటీకి ఎంపిక కోసం అందేవిధంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఒక కుటుంబాన్ని ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారులకు ఉండాల్సిన 2.20 ఎకరాల భూమి కంటే తక్కువ ఉన్నట్లయితే చుట్టుపక్కల ఉన్న రైతులలో ఇద్దరూ లేదంటే ముగ్గురిని కలిపి ఒక యూనిట్ గా పరిగణిస్తారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఐటీడీఏ పీవో చిత్రా మిశ్రా, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిటిడిఓ ప్రేమ కళ, డిఆర్డివో మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న పర్సు అప్పగింత..




**వేములవాడ జూలై 25 ( మన వార్త ప్రతినిధి కట్కూరి ప్రశాంత్ కుమార్ )**

చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన తుపాకుల లక్ష్మి అనే మహిళ వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ లో శుక్రవారం పర్సు పోగొట్టుకోగా బస్టాండ్ లో కార్మికులకు పర్సు దొరకగా అట్టి పర్సును కంట్రోలర్ రూములో అప్పగించగా ఆధార్ కార్డు ఆధారంగా పర్సు ను లక్ష్మి కూతురు రూపకు అందజేశారు, పర్సులో ఆధార్ కార్డు తో పాటు టెలిఫోన్ బుక్ , 500 నగదు ఉన్నాయి, ఈ కార్యక్రమంలో పీ ఆర్వో శ్రీనివాస్ యాదవ్ , రెడ్డి సెక్యూరిటీ గార్డులు రవి, భూమా, శివ పాల్గొన్నారు.

## ఎయిర్ పోర్ట్ నిర్మాణం కావాల్సిన భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రప్రభుత్వం



**–ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య...**

**హనుమకొండ జూలై 25(మనవార్త ప్రతినిధి):**వరంగల్ నగర అభివృద్ధికి దోహదపడే మామునూరు విమానాశ్రయ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు.భూసేకరణ నిమిత్తం 205 కోట్లు విడుదల చేస్తూ నేడు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై ఎంపీ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతిక అడ్డంకిగా ఉన్న 150 కిలోమీటర్ల పరిమితిపై ఇప్పటికే కేంద్రం నుంచి అనుమతి పొందిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు నిధులు విడుదల చేయడం ద్వారా తన నిబద్ధతను మరోసారి చాటుకుంది అని పేర్కొన్నారు.ఎంతో గొప్ప చారిత్రక ప్రాధాన్యం కలిగిన వరంగల్ నగర అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అన్నారు. వరంగల్ ప్రజలు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న ఆకాంక్షలకు ఈ నిర్ణయం ఒక ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు.ఇప్పుడు కేంద్ర విమానయాన శాఖ కూడా రాష్ట్ర ప్రభుత్వ చొరవను దృష్టిలో ఉంచుకొని ఎయిర్పోర్ట్ నిర్మాణ విషయంలో తక్షణ చర్యలు తీసుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ప్రజల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన బాణాల సదానందంకు సన్మానం.....



**వేములవాడ జూలై 15 ( మన వార్త ప్రతినిధి)**

వేములవాడ పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్లో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం సందర్భంగా, గతంలో మండల విద్యాధికారిగా సేవలందించిన బన్నాజీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వేములవాడ అర్బన్ మండల విద్యాధికారి బాణాల సదానందంకు హృదయపూర్వక సన్మానం కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్ ని కూడా ఈ సందర్భంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజారత్నం, శ్రీకాంత్ రావు, సదానందం, అలాగే ఉపాధ్యాయులు పులి రాంగోపాల్ గౌడ్, వికృతి లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 80 వేల రూపాయల విలువగల ఆపిల్ ఫోన్ (ఐఫోన్)అప్ప గించిన హనుమకొండ పోలీసులు




**హనుమకొండ జూలై 25(మనవార్త ప్రతినిధి):**బొల్లి రాహుల్ అనే వ్యక్తి బైక్ పై వెళుతూ తన 80 వేల రూపాయల విలువగల ఐఫోన్ ని పోగొట్టుకున్నాడు తను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోగా శుక్రవారం ఉదయం హనుమకొండ క్రైమ్ ఆఫీసర్ అశోక్ అట్టి ఫోన్ ని గుర్తించి తిరిగి అతనికి అప్పగించడం జరిగినది

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం..




**జమ్మికుంట, జులై 25( మన వార్త ప్రతినిధి):**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ కాంగ్రెస్ నాయకులు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తా లో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ ను దహనం చేశారు.హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వాక్యాలకు వెనక్కి తీసుకొని సీఎంకి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు రాష్ట్రంలో పరిపాలన చేసి ప్రతి ఎమ్మెల్యే,మంత్రుల ఫోన్లు ట్రాపింగ్ చేసిన నీచ నికృష్టమైన ప్రభుత్వం మీది ప్రజా ప్రభుత్వం పై ఎప్పుడు బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాష్ట్ర మంత్రులు ఓబీసీ సమావేశాలకు ఢిల్లీకి వెళ్లిన సందర్భాన్ని ఆసరాగా చేసుకొని మాట్లాడడం సరికాదని అన్నారు.లేనియెడల హుజురాబాద్ నియోజకవర్గంలో అడుగడుగునా నిన్ను అడ్డుకొని నియోజకవర్గంలో తిరగనీయమని హెచ్చరించారు.అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌశిక్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలోహుజురాబాద్ మండల,పట్టణ అధ్యక్షులు,కిరణ్,తిరుపతి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు రాహుల్,బాబు,పుష్పలత,భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు పెన్షన్లు ఇవ్వాలి...



**మెదక్ జిల్లా: జులై 25( మన వార్త ప్రతినిధి )**
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే దివ్యాంగులను పెన్షన్లు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పిద్దాని మెదక్ జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు బాచుపల్లి పాండు అన్నారు శుక్రవారం రోజున మెదక్ టౌన్ లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్ లో వీహెచ్పీఎస్ వికలాంగుల అనుబంధా సంఘాల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించరీ.విహెచ్పిఎస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు అధ్యక్షున జరిగిన సమావేశం సందర్భంగా. ముఖ్య అతిథులు హాజరైన దండు శంకర్. వీహెచ్పీఎస్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల దివ్యాంగులకు ప్రభుత్వం వికలాంగుల పక్షాన పింఛన్ పెంచి పెంచుతామన్న మాట ప్రకారం పింఛన్ తక్షణమే ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు మెదక్ జిల్లా ఇంచార్జీ లుబొజ్జ సైదులు విజయ్ కుమార్ మాట్లాడుతూపద్మశ్రీ మందా కృష్ణ మాదిగ ఈనెల 28న మెదక్ లో సాయి బాలాజీ గార్డెన్ లో వికలాంగులు అనాధ వృద్ధులు వితంతుల బీడీ చేనేత కార్మికుల. ఇటీ సమావేశానికి ముఖ్య వస్తున్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం ప్రస్తుతం ఇచ్చే పింఛన్ వికలాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులు వితంతువులకు 2000 నుండి 4000 వరకు ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకొని పింఛన్ పెంచాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల వికలాంగులు చేస్తున్నటువంటి డిమాండును తక్షణమే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్లు ఇవ్వకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు జరగబోయే మహాసభను ప్రతి వికలాంగులు వృద్ధులు వితంతులు ప్రతి గ్రామాల నుండి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. మహా గర్జన విజయవంతం కొరకు ప్రతి ఒక్కరు వికలాంగుల కొరకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ వరకు వృద్ధులు వితంతువులు వికలాంగులను జన సమీకరణ కొరకు ప్రతి గ్రామాల మండల నుండి పెద్ద ఎత్తున హైదరాబాద్ కు చేరుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మార్పీ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మెదక్ జిల్లా మహాజన సోషలిస్ట్ పార్టీ అధ్యక్షులు ఉషన్నగళ్ళ మురళి మెదక్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షులు ఆస్తారుగల బాలరాజ్ మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శివన్న గారి ఎల్లేష్ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్సెటి రవి. కళామండలి అధ్యక్షులు పుల్లేరా రమేష్ రావెల్లి కృష్ణ విహెచ్పిఎస్ వికలాంగుల నాయకులు చిప్ప కృష్ణ సుడిగళ్ల భూమయ్య సంజీవులు రమేష్ మన్నె రమేష్ కుమార్ పాల్గోన్నారు.

# శ్రవణం మొదటి శుక్రవారం ప్రత్యేక పూజలు..



**జమ్మికుంట, జులై 25( మన వార్త ప్రతినిధి):**
శ్రావణ మాస మొదటి శుక్రవారం పట్టణంలోని అతి పురాతణమైన శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మలగుడి లో భక్తులు, మహిళలు మరియు అన్నపూర్ణ సేవా సమితి ,భవాని భజన మండలి మహిళలు అమ్మ వార్లకు ఓడి బియ్యం సమర్పించారు. మహాదేవునికి పంచామృతాలతో అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారికీ ప్రీతి పాత్రమైన కదంబ పుష్పాలతో అమ్మవారికి అష్టోత్తరంతో కదంబ పుష్పాలు సమర్పించారు. మహిళలు లలితా సహస్ర నామ స్తోత్రం మరియు విష్ణు సహస్రనామం మరియు శివ చాలీసా పారాయణం అత్యంత భక్తి శ్రద్ధలతో చేశారు. తదనంతరం భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు మండలేముల వేణుగోపాల్ శర్మ తీర్థ ప్రసాద వితరణ చేశారు.

# అంగన్వాడి పాఠశాలలో అన్నప్రాసన కార్యక్రమం



**మన వార్త శ్రీరంగాపురం ప్రతినిధి జులై 25 :** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని అంగన్వాడి మూడవ సెంటర్లో విద్యార్థులకు అన్నప్రాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని అంగన్వాడీ టీచర్ మంజుల రాణి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని,ఆరు నెలల వరకు తల్లిపాలనే త్రాగించాలని,ఇంట్లో వండిన వివిధ రకాల పోషకాలను పిల్లలకు తినిపించాలని,అంగన్వాడీ కేంద్రం నుంచి ఇచ్చే బాలామృతాన్ని తినిపించాలని,ఈ విధంగా పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించి పిల్లల సంరక్షణ చూసుకోవాలని వారు విద్యార్థుల తల్లిదండ్రులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ జ్యోతి,పిల్లల తల్లిదండ్రులు జయసుధ,మనీషా,ఉష,హాజీరా బేగం,విజయలక్ష్మి,స్వప్న,గీత మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ రఘునందన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం...



**చేగుంట జూలై 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
చేగుంట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చేగుంట మండల శాఖ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చిత్రపడాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సిద్దిపేట బిజెపి అధ్యక్షుడు బైరి శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పరిపాలన లో ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం లేదనీ, రఘునందన్ రావు ఎంపీ అయినా మొదటి సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగినదనీ అన్నారు. చేగుంట మెదక్ వెళ్లే దారిలో ఉన్న రైల్వే గేటు వద్ద ఫ్లై ఓవర్ సాంక్షన్ చేయించడం జరిగిందని. ఇది 100% కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరు చేయడం జరిగిందని 45 వేల కోట్ల నిధులు మంజూరు చేయించి ఇక్కడ బ్రిడ్జి వేయడం జరుగుతున్నదనీ.ప్రజల ఎన్నో సంవత్సరాల కల నెరవేరనున్నదనీ. ఆగస్టు రెండవ తేదీన ఇక్కడ శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, జిల్లా ఎన్నికల ఇన్చార్జి కనకయ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఎల్లారెడ్డి, చేగుంట మండల మాజీ అధ్యక్షుడు చింతల భూపాల్,చేగుంట పట్టణ అధ్యక్షుడు సాయి ప్రసాద్,రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు కరణం గణేష్ రవికుమార్, దుబ్బాక నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద్, మండల జడ్పిటిసి ఎన్నికల ఇంచార్జ్ బిక్షపతి, మాజీ ఏఎంసీ చైర్మన్ గడ్డమీద సుజాత, మహిళా మోర్చా అధ్యక్షురాలు లావణ్య, నాగభూషణం, మాజీ ఎంపీపీ పాండు, తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పట్టించుకోని కల్వకుర్తి కాంగ్రెస్ శ్రేణులు



**కల్వకుర్తి.జులై 25 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో గత ప్రభుత్వం చేపట్టిన రోడ్డు వెడల్పు పనులలో భాగంగా హైదరాబాద్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ లో పెట్టడంజరిగింది.టిఆర్ఎస్ ప్రభుత్వం ఓటమిపాలై కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతున్న కల్వకుర్తి నియోజకవర్గంలో మేము కాంగ్రెస్ పార్టీ లీడర్ లం అని చెప్పుకునే నాయకులకు వ్యవసాయ మార్కెట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కనిపించడం లేదా?విగ్రహం పెట్టేటప్పుడు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ నాయకుల హడావుడి అంతా ఇంతఉండదు.ఇప్పుడు ఎంతోకాలంగా వ్యవసాయ మార్కెట్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం కాంగ్రెస్ నాయకుల నిర్లక్ష్యానికి రక్త కన్నీరు పెట్టుకుంటుంది.మన ప్రాంతవాసిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టి పెరిగిన జిల్లాలో ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి పునాదులు వేసిన వ్యక్తి మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ విగ్రహానికి ఇది ఘోర అవమానమే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి చేసుకుంటున్న నిమ్మకు నీరెత్తినట్టు కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు వ్యవహరించడం కల్వకుర్తి పట్టణంలోచర్చనీయాంశమైంది. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే విగ్రహాన్ని గతంలో పెట్టినట్టు ఒక స్థలం చూసి పెట్టాలని కల్వకుర్తి ప్రజలు కోరుతున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు శిక్ష



**హసన్ పర్తి జూలై25 (మనవార్త ప్రతినిధి):**హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన కోనేటి అంజి బాబు,తండ్రీ పేరు యాదయ్య, వయస్సు 38,వృత్తి. డ్రైవర్ గ్రామం తిమ్మాపూర్,జిల్లా నల్గొండ అను వ్యక్తిను హసన్ పర్తి పోలీసులు శుక్ర వారం మేజిస్ట్రేట్ వేణుగోపాల్ ఎదుట హాజరు పరచగా,ఐదు రోజుల జైలు శిక్ష విధించారు కోనేటి అంజి బాబును పరకాల సబ్ జైలుకు పంపారు.

# ఎరువులు విత్తన దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారులు...




**-ఈపాస్ మిషన్ ద్వారానే ఎరువులను విక్రయించాలి జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్...**
**నార్సింగి, జూలై 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)**
నార్సింగి మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువులను తప్పనిసరిగా ఈ.పాస్ మెషిన్ ద్వారానే అమ్మకాలు జరపాలని, ప్రతి రైతు ఆధార్ వివరాలను సేకరించిన తర్వాతనే ఎరువులను అందజేయాలని అన్నారు. ఎరువుల నియంత్రణ చట్టం 1985 కు లోబడి వ్యాపారం నిర్వహించాలని, లేదా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలిపారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఎప్పటి కప్పుడు కలెక్టర్ ఆదేశాల మేరకు ఉన్నత అధికారులతో సంప్రదింపులు జరుపుతూ కావాల్సిన ఎరువులను అందించేందుకు ప్రణాళిక చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయ సహాయ సంచాలకుడు వినయ్ కుమార్, ఇంచార్జ్ సహాయ వ్యవసాయ సంచాలకుడు రాజ్ నారాయణ, ఇన్చార్జి వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమతుల లేకుండా ఇటుకను తరలిస్తున్న ఇటుక ట్రాక్టర్లను పట్టుకున్న మైనింగ్ అధికారులు



**చిన్న శంకరంపేట జూలై 25 (మన వార్త ప్రతినిధి నరేందర్)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఎలాంటి మైనింగ్ అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నిర్వహిస్తూ అక్రమంగా ఇటుకను తరలిస్తున్న మండల పరిధిలోని గవలపల్లి తాండకు చెందిన పంతుల్య రెండు ట్రాక్టర్లు, అంబాయిపేట గ్రామానికి చెందిన బాబా గౌడ్ కు చెందిన ఒక ట్రాక్టర్ మొత్తం మూడు ట్రాక్టర్లను శుక్రవారం చేగుంట మెదక్ రహదారిపై మైనింగ్ ఆర్ ఐ లక్ష్మీనారాయణ పట్టుకొని, ఒక్కో ట్రాక్టర్ కు 20వేల రూపాయల చొప్పున జరిమానా విధించి వాటి డబ్బులు చెల్లించిన తర్వాత ట్రాక్టర్లను వదిలీ పెట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనింగ్ అనుమతులు లేకుండా ఎవరు కూడా ఇటుక బట్టిలను నిర్వహించకూడదని, అక్రమంగా మట్టిని తరలించవద్దని ఎవరైనా అక్రమ మట్టి తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక



**వేములవాడ జూలై 25 (మన వార్త )** ధర్మారం మండల కేంద్రంలోని సాయి మణికంఠ మోడ్రన్ హై స్కూల్ కి చెందిన విద్యార్థి ఆర్ కౌశిక్ 23వ తేదీన జగిత్యాల జిల్లాలో నిర్వహించినటువంటి సబ్ జూనియర్ బాక్సింగ్ సెలక్షన్ ట్రాయల్స్ లో ప్రతిభ కనబరిచి ఈనెల 25నుండి27 తేదీలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ జైన సురేష్ కుమార్, మేనేజింగ్ డైరెక్టర్ జైన రమాదేవి , పిఈటి సాయికుమార్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని అభినందించారు. తను రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడానికి సహకరించినటువంటి పీఈటీ మరియు పాఠశాల యజమాన్యానికి విద్యార్థి కృతజ్ఞతలు తెలిపడు.

## అక్రమ బ్లాస్టింగ్ పేలుడు పదార్థాలు స్వాధీనం..



**-కంప్రెసర్ ట్రాక్టర్ స్వాధీనం...**
**ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు...**

**-తూప్రాన్ జులై 25 (మన వార్త ప్రతినిధి పి. ఆంజనేయులు గౌడ్)** తూప్రాన్ మండలం గుండ్రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని గౌడిగూడెంలో రైతు రామచంద్రారెడ్డి తన పొలంలో ఉన్న బండ రాళ్లను ఎలాంటి అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు ఉపయోగించి తొలగిస్తున్నాడనే నమ్మదగిన సమాచారంతో తూప్రాన్ ఎస్ఐ శివానందం తన సిబ్బందితో మెరుపు దాడి చేశారు. బండరాళ్లను పగలగొడుతున్న ముగ్గురు వ్యక్తులతో పాటు పేలుడు పదార్థాలు, కంప్రెసర్ ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శివానందం మీడియాకు తెలిపారు. అనుమతులు లేకుండా పేలుడు పదార్థాలు కలిగి ఉన్న వ్యక్తులపై చట్టరీ చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## విడుదల తేదీని లాక్ చేసిన 'సుందరకాండ'




టాలీవుడ్ నటుడు నారా రోహిత్ యొక్క మైలురాయి 20వ చిత్రం 'సుందరాకండ' ను తొలిసారిగా వెంకటేష్ నిమ్మాలపుడి డైరెక్ట్ చేస్తున్నారు. ఈ చిత్రం పండుగ విడుదల కోసం లాక్ చేయబడింది మరియు ఆగస్టు 27న థియేటర్లను తాకనుంది.నారా రోహిత్ పుట్టినరోజు యొక్క ప్రత్యేక సందర్భంగా ఈ ప్రకటన జరిగింది. సుందరాకండ అనేది తేలికపాటి, స్లైస్-ఆఫ్-లైఫ్ ఎంటర్టైనర్, ఇది నారా రోహిత్ జీవితంలోని రెండు విభిన్న దశల నుండి రెండు వేర్వేరు ప్రేమ కథలను ప్రదర్శిస్తుంది. విడుదల తేదీ ప్రకటన పోస్టర్ తన పాఠశాల రోజుల్లో శ్రీదేవి మరియు తన 30వ దశకం మధ్యలో శ్రీదేవి మరియు వృతి వాఘనిలతో అతని రొమాన్స్ ని హైలైట్ చేస్తుంది. ఈ చిత్రంలో రోహిత్ సరసన వృతి వాఘని కథానాయికగా నటిస్తుండగా, శ్రీ దేవి విజయ్ కుమార్ ఆమె తల్లిగా నటించారు. ఈ చిత్రంలో నరేష్ విజయ కృష్ణ, వాసుకి ఆనంద్ కీలక పాత్రలు పోషించనున్నారు. ఈ చిత్రానికి సందీప్ ఎగ్జిక్యూటివ్ నిర్మాత కాగా, రాజేష్ పెంటకోట ప్రొడక్షన్ డిజైనర్, రోహన్ చిల్లాలే ఎడిటర్ గా ఉన్నారు. ఈ చిత్రానికి పృథ్వీ మాస్టర్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ, విశ్వ రఘు డ్యాన్స్ కొరియోగ్రఫీని నిర్వహించగా, నాగు తలారి %ఎఖీశ% సూపర్వైజర్గా ఉన్నారు. ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, ప్రదీష్ ఎమ్ వర్మ చిత్ర విజువల్స్ను సంగ్రహించారు. సంతోష్ చిన్నపోల్లా, గౌథం రెడ్డి, మరియు రాకేశ్ మహంకల్లి నిర్మించిన ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.

## మక్కాకు వెళ్తున్న తోటి జర్నలిస్టుకు సన్మానించిన జర్నలిస్టులు...



**జులై 25 మనవార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణానికి చెందిన ఉర్దూ రిపోర్టర్ మొహమ్మద్ సిరాజ్ ఈనెల 26 తేదీన మక్కా ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా కల్వకుర్తి జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మక్కాయాత్ర ముగించుకొని ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## శ్రావణమాసం సందర్భంగా శ్రీ సంతోషిమాత దేవాలయంలో మహిళా భక్తుల సందడి...



**-అమ్మవారికి ఒడిబియ్యం అందజేసిన మహిళలు...**

**జమ్మికుంట, జులై 25( మన వార్త)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని స్థానిక దేవాలయాల్లో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా మహిళా భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా స్థానిక శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో శ్రీ సంతోషి మాత అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో మహిళ భక్తులు పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంత అమ్మవారికి ఓడి బియ్యం, చీర, గాజుల సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు రతన్ శర్మ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, ప్రతి శ్రావణ మాసంలో అమ్మవారికి ఓడి బియ్యం మహిళలు అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అన్నారు.

## విశ్వంభర స్పెషల్ సాంగ్ షూట్

### చిరుతో స్టెప్పులేయనున్న ఆ క్రేజీ హీరోయిన్



ప్రస్తుతం వరుస లతో ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయ్యారు మెగాస్టార్ చిరంజీవి. ఇప్పటికే విశ్వంభర చిత్రంలో నటిస్తున్న చిరు.. ఇటీవలే డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో మరో కొత్త ప్రాజెక్ట్ స్టార్ట్ చేసిన సంగతి తెలిసిందే.బింబిసార తో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు వశిష్ట విశ్వంభర చిత్రానికి దర్శకత్వానికి వహిస్తున్నారు. సోషియో ఫాంటసి యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రాన్ని సంక్రాంతికి రిలీజ్ చేస్తామని ప్రకటించారు. దీంతో కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. అయితే వరుసగా పోస్టర్స్ రిలీజ్ చేస్తూ పై క్యూరియాసిటినీ పెంచారు మేకర్స్. తాజాగా మరోసారి ఫ్యాన్స్ ముందుకు క్రేజీ అప్డేట్ తీసుకువచ్చారు.విశ్వంభర షూటింగ్ ఎట్టకేలకు చివరి దశకు చేరుకున్నట్లు తెలుస్తోంది. శుక్రవారం ఫైనల్ షెడ్యూల్ షూటింగ్ స్టార్ట్ అయ్యింది. ఇందులో భాగంగా ఓ స్పెషల్ సాంగ్ షూట్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఫోటో పంచుకున్నారు. ఈ పాటకు గణేశ్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మంచి మాస్ డ్యాన్స్ నంబర్ కంపోజ్ చేశారు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. "విశ్వంభర తన చివరి షెడ్యూల్ ను అద్భుతమైన డ్యాన్స్ నంబర్ తో ప్రారంభమైంది. మెగాస్టార్ స్టైల్, గ్రేస్ తో గణేష్ ఆచార్య కొరియోగ్రఫీలో ఈ పాటను చిత్రీకరిస్తున్నాం. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన ట్రీట్ ఎదురుచూస్తుంది" అని తెలిపారు.ఇక ఈ లో స్పెషల్ పాటలో మెగాస్టార్ తో కలిసి బాలీవుడ్ బ్యూటీ మౌనీ రాయ్ స్టెప్పులేయనున్నట్లు తెలుస్తోంది. ఇంకా ఈ విషయం అధికారికంగా వెల్లడించలేదు. నాగిని సీరియల్ ద్వారా పాపులర్ అయిన మౌనీ రాయ్.. ఆ తర్వాత హిందీలో పలు ల్లో నటిస్తుంది. కేజీఎఫ్ చాప్టర్ 1లో స్పెషల్ సాంగ్ చేసింది. ఇప్పుడు విశ్వంభర చిత్రంలో నటించనున్నట్లు తెలుస్తోంది.

Edited, Published & Owned by BHUPATHI SANTHOSH. Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | RNI No: TGTEL/25/A1882,Email:Mana vaartha tg. Daily@gmail.com